## వన మహోత్సవంలో జిల్లాను అగ్రగామిగా నిలబెడదాం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 195 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- శుక్రవారం 12 జూలై 2024


## 7,213కి.మీ మేర రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక: పవన్



**అమరావతి,జులై11(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో 7,213 కి.మీ మేర రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించినట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. గురువారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు.రోడ్ల నిర్మాణానికి రూ.4,976 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. 250 జనాభా ఉన్న ప్రతిగ్రామానికి రోడ్లు అనుసంధానం చేస్తామన్నారు. మ్యాచింగ్ గ్రాంట్ 10శాతానికి తగ్గించేలా కేంద్రంతో చర్చిస్తామని పవన్ కల్యాణ్ చెప్పారు.




# అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం..!

# రాష్ట్ర ఆదాయం పెంచాలి..!

**హైదరాబాద్, జులై11(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్టానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని.. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌ఎడ్డి అధికారులను ఆదేశించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలను తయారు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు సాధించిన పురోగతిని బేరీజు వేసుకోవాలని సూచించారు. ఆదాయం తెచ్చి పెట్టే వనరులపై, పన్నుల వసూళ్లపై అధికారులు నిక్కచ్చిగా ఉండాలని సూచించారు. సంబంధిత విభాగాన్ని అవసరమైతే పునరవ్యవస్థీకరించుకోవాలని, ఆదాయం రాబట్టేందుకు వీలైనన్ని సంస్కరణలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు.రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులతో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎస్ శాంతికుమారి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. సచివాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా

వివరాలు 2లో

# బండికి.. మోడీ, రేవంత్ స్పెషల్ బర్త్ డే విషెస్



**హైదరాబాద్, జులై11(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు ప్రధాని మోడీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీ విషెస్‌ను లేఖ ద్వారా తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ లోని బండి సంజయ్ నివాసానికి పూలబొకే, బర్త్ డే గ్రీటింగ్స్ పంపించి మరీ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు బండికి విషెస్ చెప్పారు. ఇదిలా ఉండగా ఆస్ట్రేలియా పార్లమెంట్ ఫైనాన్స్ అండ్ ఎకనామిక్స్ స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఎంపీ డాక్టర్ డేనియల్ ములినో.., సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంపై అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా సంజయ్ ఆస్ట్రేలియాలో పర్యటించాలని ఆహ్వానించారు. డేనియల్‌తో పాటు ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ విక్టోరియా జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్ వడ్లకొండ, విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ సాయిని రాజ్ కుమార్ సంజయ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

### తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని

# ఆశిస్తున్నా: కెటిఆర్



**హైదరాబాద్, జులై11(పిసిడబ్ల్యూ న్యూస్):** చంద్రబాబు, నితీశ్ కుమార్ కు చెందిన పార్టీలు మద్దతు ఇవ్వకపోతే మోడీ ప్రభుత్వం గట్టెక్కేదే కాదు. ఆ విషయం అందరికీ తెలుసు. కాగా చంద్రబాబు నాయుడు తన డిమాండ్లను మోడీ ముందుంచి నెరవేర్చుకునే పనిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధికి రూ. 1 ట్రిలియన్ కోరారని సమాచారం. అంటే లక్ష కోట్ల రూపాయలు. ఈ వార్త బ్లూమ్ బర్గ్ వెబ్ సైట్ ప్రకటించింది. దానికి సంబంధించిన కథనాన్ని మనేకా దోశి అనే జర్నలిస్టు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.జర్నలిస్ట్ మనేకా ట్వీట్ పై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. ప్రాంతీయ పార్టీలను గెలిపించుకుంటే కేంద్రంలో ఎలా చక్రం తిప్పొచ్చో దీని ద్వారా తెలుస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ పరిణామాలన్నింటినీ గమనిస్తున్నారన్నారు. స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని తెలిపారు.లోక్ సభ ఎన్నికలు అయిపోగానే సింగరేణిని బిజెపి ప్రభుత్వం వేలం వేసిందన్నారు కెటిఆర్. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ భూములను తనఖా పెట్టేందుకు సిద్ధమైందన్నారు.



### మద్యం కేసు.. కేజ్రీవాల్ కెరీర్‌కు

# ఓ క్వశ్చన్ మార్క్

**ఢిల్లీ,జులై11(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీ ఢిల్లీని గందరగోళ పరిస్థితిలోకి నెట్టివేసిందన్నారు. అలాగే మద్యంకేసు కేజ్రీవాల్ రాజకీయ భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చిందన్నారు.మద్యం కుంభకోణంలో అందిన రూ.100 కోట్లలో కొంత భాగాన్ని కేజ్రీవాల్ స్వయంగా వాడుకున్నారని, ఆ నిధులతోనే గోవాలోని విలాసవంతమైన హోటల్‌లో బస చేశారని ఈడీ అభియోగపత్రం దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందిస్తూ.. ఆ కేసు ఢిల్లీ సీఎం రాజకీయ కెరీర్‌కు ఓ క్వశ్చన్ మార్క్ పెట్టిందని విమర్శించారు. ఈ కుంభకోణంలో వారితో కాంగ్రెస్ కూడా చేరిందని, ఆ రెండు పార్టీలు కలిసి ఢిల్లీని దోచుకునేందుకు అవినీతి కూటమిని ఏర్పాటు చేశాయని దుయ్యబట్టారు. ఆప్ అరాచకపాలనతో ఢిల్లీ ప్రజలు విసిగిపోయారన్నారు.గుట్టల్లా పోగుపడిన చెత్తను తొలగిస్తామని, రాజధాని నగరాన్ని శుభ్రంగా ఉంచుతామని వారు చేసిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. వారు ఢిల్లీ నీటి సరఫరా మీద కాకుండా మద్యం మీద దృష్టి సారించారన్నారు. ఈ లిక్కర్ పాలసీ నుంచి తాను లబ్ధి పొందినట్లు ఎలాంటి ఆధారాలు లేవని కేజ్రీవాల్ చెప్తున్నారని, ఈడీ మాత్రం అన్ని ఆధారాలను కోర్టుల ముందు ఉంచుతోందని వెల్లడించారు.పీఎంఎల్‌ఏ కోర్టులో ఈడీ దాఖలు చేసిన అభియోగపత్రంలో కేజ్రీవాల్‌ను కీలక కుట్రదారుగా పేర్కొన్న సంగతి తెలిసిందే. "గోవాలోని గ్రాండ్ హయత్ హోటల్‌లో బస చేశారు. ఈ బిల్లును కేసులో నిందితుడైన చన్‌ప్రీత్ సింగ్ చెల్లించారు. సౌత్ గ్రూప్‌తోపాటు రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు ఈ కేసులో రూ.100 కోట్ల ముడుపులిచ్చారు. ఇందులో రూ.45 కోట్లను గోవాలో 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కోసం ఆప్ వినియోగించుకుంది. ప్రతి దశలో ఈ రూ.100 కోట్లపై కేజ్రీవాల్ నియంత్రణ కలిగి ఉన్నారు. నిధుల సేకరణ, కలిగి ఉండటం, బదిలీ చేయడం.. ఇలా ప్రతి విషయంలోనూ కేజ్రీవాల్ కుట్ర ఉంది. అందుకే మనీ లాండరింగ్ కేసులో ఆయన శిక్షకు అర్హుడు" అని ఈడీ కోర్టుకు తెలిపింది.

### నీట్‌పై సుప్రీం విచారణ

# జులై 18కి వాయిదా

**● పరీక్షను రద్దు చేయడం కుదరదు ● స్పష్టం చేసిన కేంద్రం, ఎన్‌టిఎ**

**న్యూఢిల్లీ,జులై11(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రశ్నాపత్రం లీకేజీతోసహా అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నీట్ యుజి-2024 పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణను జులై 18వ తేదీకి సుప్రీంకోర్టు గురువారం వాయిదా వేసింది. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) బుధవారం సమర్పించిన అఫిడవిట్ల ప్రతులు తమకు అందలేదని కొందరు న్యాయవాదులు కోర్టుకు తెలియచేయడంతో విచారణను వచ్చే గురువారానికి చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం వాయిదా వేసింది.గురువారం కొద్దిసేపు జరిగిన విచారణ సందర్భంగా తదుపరి విచారణను జులై 15వ తేదీకి వాయిదా వేయాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అయితే తాను ఆ రోజు అందుబాటులో ఉండనని కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు విన్నవించారు. ఈ సందర్భంగా నీట అక్రమాలకు సంబంధించిన ఆరోపణలపై దర్యాప్తు జరుపుతున్న సిబిఐ తమకు స్టేటస్ రిపోర్టును అందచేసిందని ధర్మాసనం తెలిపింది.కాగా..కేంద్ర ప్రభుత్వం బుధవారం సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో నీట్ యుజి పరీక్షలో భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు ఎటువంటి సూచనలు లేవని పరీక్షా ఫలితాలపై అధ్యయనం చేసిన ఐఐటి మద్రాసు తన నివేదికలో తెలియచేసిందని పేర్కొంది. ప్రశ్నాపత్రం లీకేజీ విస్తృతంగా జరిగినట్లు కూడా సూచనలు ఏవీ లేవని, అభ్యర్థులకు వచ్చిన మార్కులు అసాధారణంగా కనపడడం లేదని ఐఐటి మద్రాసు పేర్కొంది. మాస్ మాల్‌ప్రాక్టీస్ జరిగే అవకాశాలు చాలా తక్కువని కేంద్రం తన అఫిడవిట్‌లో స్పష్టం చేసింది. 550 నుంచి 720 వరకు మార్కులు సాధించిన అభ్యర్థుల సంఖ్య ఈసారి అధికంగా ఉందని, దీనికి కారణం 25 శాతం సిలబస్‌ను తగ్గించడం కావచ్చని కేంద్ర విద్యా శాఖ తన అఫిడవిట్‌లో అభిప్రాయపడింది. ఇలా అధిక మార్కులు సాధిచిన అభ్యర్థులు అనేక నగరాలకు, భిన్నమైన పరీక్షా కేంద్రాలకు చెందినవారని కేంద్రం తెలిపింది.నీట్ యుజి 2024 పరీక్షను రద్దు చేయాలన్న ప్రతిపాదనను కేంద్రం, ఎన్‌టిఎ తమ వేర్వేరు అఫిడవిట్లలో గట్టిగా తోసిపుచ్చాయి. మొత్తం పరీక్షను రద్దు చేయడం లక్షలాదిమంది నిజాయితీరులైన అభ్యర్థులకు హాని చేయడమేనని, పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల కెరీర్ అవకాశాలను దెబ్బతీసినట్లేనని కేంద్రం స్పష్టం చేసింది. మే 5న 511 నగరాలలోని 4,750 కేంద్రాలు, విదేశాలలో 14 కేంద్రాలలో ఎన్‌టిఎ నిర్వహించిన నీట్ యుజి పరీక్షకు దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. 700కిపైగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లోని ఎంబిబిఎస్, బిడిఎస్, ఆయుష్ కోర్సులకు చెందిన 1.08 లక్షల సీట్లను భర్తీ చేసేందుకు నీట్ యుజి పరీక్షను ఎన్‌టిఎ నిర్వహించింది.



## త్వరలోనే దివ్యాంగులకు

# తీపి కబురు

**● ఉన్నత విద్యా సంస్థల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్లు, 5 ఏండ్ల వయస్సు సడలింపు జి ఓ కోసం కృషి ● వికలాంగుల ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**



**హైదరాబాద్, జూలై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** వికలాంగుల హక్కుల చట్టం 2016, 32 సెక్షన్ ప్రకారం ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థల్లో, ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే విద్యా సంస్థల్లో వికలాంగులకు 5 శాతం తగ్గకుండా రిజర్వేషన్లు కల్పించాలని, ఆయా విద్యా సంస్థల్లో ప్రవేశాలకు గరిష్ఠ వయో పరిమితిని ఐదు సంవత్సరాలకు పెంచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి జి.ఓ విడుదల చేయడానికి కృషి చేస్తున్నట్లు వికలాంగుల ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ అన్నారు. గురువారం మలక్ పేట లోని వికలాంగుల సంక్షేమ శాఖ, సహకార శాఖ రాష్ట్ర కార్యాలయంలో మొదటి రోజు విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు వికలాంగులు పట్ల అత్యంత ప్రేమతో ఉన్నారని విద్య ద్వారానే వికలాంగుల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమనే సంకల్పంతో ఉన్నారని త్వరలోనే విద్యలో రిజర్వేషన్లు అనే తీపి కబురు వస్తుందని ఆయన తెలియజేశారు.

## రాష్ట్ర ఆదాయం పెంచాలి..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో వివిధ అంశాలను చర్చించారు. వార్షిక లక్ష్యంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు వచ్చిన ఆదాయం అంత ఆశాజనకంగా లేదని సీఎం పేర్కొన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే మంత్లీ టార్గెట్‌ను నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఇకపై ప్రతినెలా మొదటి వారంలో నిర్ణీత ఆదాయ లక్ష్యాలపై తానే స్వయంగా సమీక్షిస్తానని చెప్పారు. నెలవారీ సమీక్షతో పాటు ప్రతి శుక్రవారం ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క సంబంధిత శాఖల లక్ష్య సాధన పురోగతిపై సమావేశమవుతారని చెప్పారు. ప్రధానంగా రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే జీఎస్టీ ఆదాయం పెంచుకునే చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, పక్కాగా ఆడిటింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఎవరినీ ఉపేక్షించొద్దన్నారు. పెట్రోల్, డీజిల్‌పై వాట్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గిందని, ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికా రులను సూచించారు. ఎన్నికల సమయంలో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినప్పటికీ అంతమేరకు ఆదాయం పెరగకపోవటానికి కారణాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశం ఉందని చర్చ జరిగింది. డిస్టిలరీస్ నుంచి మద్యం అడ్డదారి పట్టకుండా నిఘా పెట్టాలని, అందుకు అవసరమైన అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని సమావేశంలో చర్చ జరిగింది. ఈ ఆరు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో అటు కమర్షియల్ నిర్మాణాలు పెరిగాయని, గృహ నిర్మాణాలు కూడా అదే వరుసలో పుంజుకుంటాయని సీఎం అభిప్రాయపడ్డారు.

## 'లోన్ యాప్' ఫోన్ వస్తే భయపడొద్దు: పోలీసులు

హైదరాబాద్, **జూలై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాప్స్ నుంచి లోన్ తీసుకున్న వారిని, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులను ఏజెంట్ ఫోన్లు, మెసేజ్లతో వేధిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని తెలంగాణ పోలీసులు తెలిపారు. అలా ఎవరైనా ఫోన్ చేసినా, మెసేజ్లు పంపినా ఆందోళనకు గురికావొద్దంటున్నారు. ఫోన్ చేసి వేధిస్తుంటే వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. సమీపంలోని PSలో ఫిర్యాదు చేసినా సరిపోతుందని చెబుతున్నారు.



# తెలంగాణ స్టేట్ టీఎన్జీవో జేసీసిలో టీసిటీ ఎన్జీవోస్ సంఘానికి సభ్యత్ ఇవ్వండి...

**హైదరాబాద్, జులై11(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘానికి తెలంగాణ టీఎన్జీవోస్ జాయింట్ యాక్షన్ కమిటీ లో సభ్యత కల్పించాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో తెలంగాణ టీఎన్జీవోస్ కేంద్ర ఉద్యోగ భవనము లో తెలంగాణ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ముజీబ్ లకు కలిసి తెలంగాణ టిసిటిఎన్జీవోస్ సంఘం పక్షాన ఒక రిప్రజెంటేషన్ అందజేస్తూ వారికి పూలమాలలతో శాలువాలతో భారీ ఎత్తున సన్మానం చేసి ఈ సందర్భంగా వారితో రౌండ్ టేబుల్ సమావేశం జరిపి ఈ సందర్భంగా తెలంగాణ టిసిటిఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీఎన్జీవోస్ సంఘం స్థాపించబడినప్పటి నుండి ఇప్పటివరకు మా సంఘం పక్షాన అన్ని



రకాల సహాయ సహకారాలు టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘం నాయకులు ఇచ్చిన పిలుపును అందుకొని ప్రతి కార్యక్రమం లో వారితో అడుగుజాడలలో నడుస్తూ ఇప్పటివరకు టీఎన్జీవో సంఘానికి అన్ని రకాలుగా సహకరించి నా తెలంగాణ టిసిటిఎన్జీవో సంఘానికి సభ్యత కల్పించి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని టిఎన్జీవో సంఘము అధ్యక్షులు మారం జగదీశ్వర్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ ముజీబ్ లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ టి సి టీఎన్జీవోస్ సంఘానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని మరియు మా యొక్క తెలంగాణ జేఏసీ సమావేశంలో అందరితో మాట్లాడి టి సి టీఎన్జీవో సంఘానికి సభ్యత కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు సంఘ నాయకులు జి బిక్షపతి మహమ్మద్ ముజీబ్ హుస్సేన్ హరికృష్ణ సాయి కృష్ణ ఎన్వి రమేష్ జి ప్రభాకర్ గోపి కిషోర్ ప్రవీణ్ పి శ్రీనివాస్ మహ్మద్ అఖిల్ మహమ్మద్ ఫహీమ్ జనగాం శ్రీనివాస్ షేక్ ఖాజా జమ్మిలో దిన్ రమేష్ అయ్యాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వన మహోత్సవంలో జిల్లాను అగ్రగామిగా నిలబెడదాం

**● రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ ● నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు**

**హనుమకొండ ప్రతినిధి, జూలై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** మన మహోత్సవంలో అందరి భాగ్యస్వామ్యంతో విరివిగా మొక్కలు నాటి జిల్లాను అగ్రగామిగా నిలబెడదామని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులుకొండ సురేఖ పిలుపునిచ్చారు. వనమహోత్సవం గురువారం వజ్రోత్సవం లో భాగంగా వరంగల్ మహానగరక పాలక సంస్థ, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని లేబర్ కాలనీ ఈ ఎస్ ఐ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇంటింటికి మొక్కలు నాటుటకు గాను మంత్రివర్యులు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితం అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కేయం మున్షి వనోమ మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిశ్రీమత, అప్పటి నుండి ప్రతి సంవత్సరం జులై మొదటి వారంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి గుర్తు చేశారు. పచ్చదనం పెంచడంలో ప్రజలను ప్రోత్సహించి మొక్కలు నాటడంలో భాగ్య స్వాములు చేస్తూ పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద వృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. గత నెల 29వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వన మహోత్సవం వజ్రోత్సవ లోగో ఆవిష్కరించి ఈ కార్యక్రమానికి మన జిల్లా నుండే శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం 20 కోట్ల మొక్కలు లక్ష్యం, జిల్లా లక్ష్యం 24 లక్షలు కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం జిల్లా మొక్కలు నాటడంలో రెండో స్థానంలో ఉందని, ప్రథమ స్థానానికి చేరుటకు కృషి చేయాలన్నారు. రావి, వెదురు, మర్రి, చిందుగా నేరేడు, ఉసిరి, చింతా, వేప మొదలగు 12 ఫీట్ల ఎత్తుగల మొక్కలను పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. రైతులకు శాండల్ వుడ్ వెదురు ఈత ఆగ్రో ఫారెస్ట్రీ కింద పెంచుకొనుటకు మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఆలోచన బాగా ఉన్నా ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవని,నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కోతులు అడవులకు పోవాలంటే అడవిలో పండ్ల మొక్కలు విరివిగా నాటాలని అడవి శాఖ అధికారులకు దేశాలు జారీ చేశామని మంత్రి అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు మానవునికి కూడా ముప్పు వాటిల్లుతుందని, ప్రజలకు చైతన్యం కల్పించే విధంగా డాక్యుమెంటరీని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలించడంలో మార్పు స్వయంగా మన నుండే రావాలని, వివిధ వాణిజ్య దుకాణాల యజమానులతో సమావేశమై ప్లాస్టిక్ నియంత్రణ పట్ల వారిని జాగృతం చేసి అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ ఆధ్వర్యంలో సెంట్రల్ మీడియన్, అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ , ప్రభుత్వ ఖాళీ స్థలాలలో, చెరువులు, కుంటలలో



పర్యావరణ పరిరక్షణతో పాటు, ఆక్రమణకు గురి కాకుండా ప్రణాళిక బద్ధంగా మొక్కలు నాటడం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. వజ్రోత్సవం వన మహోత్సవం కార్యక్రమం గత 75 సంవత్సరాలుగా చేస్తున్నామని, ఇది ఒక నిర్విరామమైన యజ్ఞం అన్నారు. మొక్కల ప్రాముఖ్యత జీవన విధానం మా భారతీయ సంస్కృతిలో ఉందని, ఈ యజ్ఞాన్ని ఇలాగే కొనసాగిస్తూ వృక్ష సంపదను పెంచుతూ బయోడైవర్సిటీ పెంచుతూ, పర్యావరణ కాలుష్య సమస్యలు అధిగమిస్తూ సుఖంగా జీవనం సాగాలని ఆకాంక్షించారు. అంతకు ముందు మంత్రి , మేయర్, కలెక్టర్, డిఎఫ్ ఓ, కమిషనర్ అందరితో కలిసి వన మహోత్సవ ప్రతిజ్ఞ చేశారు. జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, డిఎఫ్ ఓ ప్రసంగించినఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వస్కుల బాబు, సురేష్ జోషి, మరుపల్ల రవి, రామ తేజస్వి శిరీష్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, బల్దియా, అటవీ, ఈఎస్ఐ ఆసుపత్రి అధికారులు, మెప్మా అధికారులు, ఆర్పీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం

**● రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని 500 కోట్లతో అభివృద్ధి చేస్తా ● పేద ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందించడమే నా లక్ష్యం ● ఇంటిగ్రేటెడ్ డివిజనల్ కార్యాలయాలు ఏర్పాటు ● నియోజకవర్గ అభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు వినతి పత్రం అందజేసా ● గడిచిన పదేళ్ళలో కల్వ కుంట్ల కుటుంబం అవినీతిలో కూరుకుపోయింది..! ● 2004 ముందు కల్వకుంట్ల ఆస్తులు ఎంతో 2024లో వారి ఆస్తులు విలువ ఎంతో ప్రజల ముందు చెప్పే ధైర్యం ఉందా..?**

**హనుమకొండ ప్రతినిధి, జూలై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా సమగ్ర అభివృద్ధికి అనేక ఆలోచనలు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. గురువారం ఘనపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. గడిచిన 15 సంవత్సరాలుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం సరైన అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత ముఖ్యమంత్రి కి నియోజకవర్గ అభివృద్ధి పైన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి విన్నవించడం జరిగిందని పేర్కొన్నారు. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ప్రధానంగా నియోజకవర్గం కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు చేపట్టాలని, పేద ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అందుకు అవసరమైన సిబ్బందిని నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించాలని వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఘనపురం నియోజకవర్గం ఒక రెవెన్యూ డివిజన్ గా ఏర్పడిందేకానీ డివిజనల్ ఆఫీసులో పనిచేయడానికి ఇక్కడ సరియైన సౌకర్యాలు లేకపోవడం వలన ఆశించిన రీతిలో అధికారులు పనిచేయలేక పోతున్నారని, ప్రజలకు సరైన సేవలు అందడం లేదని అందుకని డివిజన్ కేంద్రంలో అన్ని కార్యాలన్నీ కలిపి సమీకృత కలెక్టరేట్ మాదిరిగా , ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కాంప్లెక్స్ ను నిర్మించడానికి ప్రతిపాదన ఇవ్వడం జరిగిందన్నారు. చేశారు.



మొత్తం 15 కార్యాలయాలను 50వేల ఎస్ఎఫ్టి లో నిర్మాణం చేసి ప్రజలందరికీ ఒకే దగ్గర నుండి సేవలందించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని స్పష్టం చేశారు. సాగునీటి రంగానికి సంబంధించి స్టేషన్ ఘన్ పూర్ రిజర్వాయర్ నుండి నవాబుపేట రిజర్వాయర్ నుంచి వెళ్లే ప్రధాన కాలువ లైనింగ్ లేక ప్రతి సంవత్సరం పూడికతో కూడుకపోతుందని అన్నారు. త్వరలో మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు చేపట్టి లక్ష ఎకరాలకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఆర్ అండ్ బి కి సంబంధించిన ఆరు ప్రధాన రోడ్లను 125 కోట్లతో అభివృద్ధి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి ప్రతిపాదన అందించడం జరిగిందన్నారు. పంచాయతీ రోడ్లను అభివృద్ధి చేయడానికి నూతనంగా ఏర్పడిన చిర్బూరు, వేలేరు మండల కేంద్రాల్లో మండల కాంప్లెక్స్ ల నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని, పంచాయతీ రాజ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు అందరూ కూడా సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గానికి నిధులు మంజూరు ఇస్తామని అన్నారని తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి పనులను చేపడతామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలియజేశారు. అంతేకాకుండా విద్య వైద్యానికి సంబంధించి స్కూల్స్, ఆస్పత్రుల్లో వసతుల విషయంలో స్వయంగా పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరాన్ని బట్టి ఎస్టిమేషన్ తయారు చేసి ఇవ్వమని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామని అన్నారు. ఆ ప్రతిపాదనను రాగానే స్కూల్స్ మరియు హాస్పటల్స్ లో కూడా వసతులు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేసారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్ రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం కూడా సహకరించ లేదని మండిపడ్డారు. కేంద్రంలో ఉన్న బిజెపి గత పది ఏళ్లుగా అధికారంలో ఉండి తెలంగాణకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. తెలంగాణలో నిరుద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జాబ్ క్యాలెండర్ విడుదల చేయబోతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుందని త్వరలోనే రైతు రుణమాఫీ రైతు భరోసా రెండు కూడా అమలవుతాయని తెలిపారు. యువతను రెచ్చగొడుతున్న బిజెపి 10 ఏండ్ల కాలంలో రాష్ట్రంలో ఒక్కరికైనా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉద్యోగం వచ్చిందా అని ప్రశ్నించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర బీజేపీ నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రాముని పేరు చెప్పి రాజకీయం చేసే బిజెపి నిరుద్యోగులకు మీరు చేసింది ఏమిటో చెప్పాలని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనునిత్యం విమర్శిస్తున్న బీఆర్ఎస్ 10 సంవత్సరాల అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలన్నారు. కుటుంబానికే పరిమితమైన అధికారం అవినీతి అహంకారం వల్లనే బీఆర్ ఎస్ ఓడిపోయిందని విమర్శించారు. రాజకీయ వలసల గురించి మాట్లాడే నైతికత మీకు లేదని అన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలను విలీనం చేసుకొని రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్ అని విమర్శించారు. మళ్లీ ఏం ముఖం పెట్టుకొని వలసల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ మాటలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. రాజకీయ వలసల గురించి స్పీకర్ గాని కోర్టులు గాని వారి అభిప్రాయాలు తెలియజేస్తాయన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అవినీతి విపరీతంగా పెరిగిందన్నారు. శాఖలను పంచుకొని మరీ అవినీతికి పాల్పడ్డారని అన్నారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత, సంతోష్ ల ఆస్తులు 2014 ముందు ఎంత వున్నాయో 2024 లో ఎంతున్నాయో మీ ఆస్తి వివరాలు ప్రజలకు ముందుకు వచ్చి వెల్లడించే ధైర్యం ఉందా అంటూ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శలు చేయడం సరికాదన్నారు. బిఆర్ ఎస్ నాయకత్వం పైన నమ్మకం లేకనే కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పార్టీ పునర్నిర్మాణం పైన దృష్టి పెట్టాలన్నారు. లేదంటే బిఆర్ఎస్ కనుమరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా మెజారిటీ సీట్లలో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# భారత నాస్తిక సమాజం మహాసభలను విజయవంతం చేయండి

● ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్




**హన్మకొండ జిల్లా, జూలై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రంలో జరుగు భారత నాస్తిక సమాజం మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం భారత నాస్తిక సమాజం మూడో మహాసభల గోడ ప్రతులను సాయిని నరేందర్ ఆవిష్కరనలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24న హన్మకొండ జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి పి.ఆర్.రెడ్డి భవనంలో డాక్టర్ జయ గోపాల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న భారత నాస్తిక సమాజం మూడో మహాసభలను విజయవంతం చేయాలని వారు అన్నారు. సమాజంలోని కుల, మత మూఢనమ్మకాల నిర్మూలన కోసం కృషి చేస్తున్న భారత నాస్తిక సమాజం గత 52 సంవత్సరాలుగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో చైతన్య కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. పాలకపక్షాలు అవలంబిస్తున్న మత మూఢ విశ్వాసాలను నిర్మూలించి మూఢనమ్మకాల నిర్మూలన చట్టం కోసం ప్రజల్లో నెలకొని ఉన్న ఆశాస్త్రీయ భావాలను రూపుమాపేందుకు నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్న భారత నాస్తిక సమాజాన్ని అంతర్జాతీయ బ్రేవో మైండ్ అవార్డు గ్రహీత డాక్టర్ జయ గోపాల్ ఆలోచనల్లో నుంచి వెలబడ్డ భారత నాస్తిక సమాజం ఐదు దశాబ్దాలను పూర్తిచేసుకుని అప్రతిహతంగా కొనసాగుతున్న భారత నాస్తిక సమాజం తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభలు నిర్వహించడం చారిత్రకమని వారు అన్నారు. ఈ మహాసభలను విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు, రచయితలు, ప్రజా సంఘాలు, శాస్త్రీయ దృక్పథం కలిగిన వారంతా ఈ మహాసభలలో పాల్గొని పాలకవర్గాలు అవలంబిస్తున్న మత, మూఢ విశ్వాసాలను ఎండగట్టి ప్రజల్లో శాస్త్ర సాంకేతిక ఆలోచనలను పెంపొందించేందుకు కృషి చేస్తున్న భారత నాస్తిక సమాజం మహసభలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కోఆర్డినేటర్ చార్వాక, భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ, రాష్ట్ర కమిటీ సభ్యుడు గుత్తికొండ చక్రధర్, బీసీ సంఘం నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, హన్మకొండ జాక్ అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్, న్యాయవాదులు కూనూరు రంజిత్ గౌడ్, జె జె స్వామి, సుందర్ రామ్, వివిధ సంఘాల నాయకులు మాదాసు సురేష్, తాటికొండ సద్గుణ, సింగారపు అరుణ, తాడూరి మోహన్, సూరం నిరంజన్, మామిడి రాకేష్, అనిశెట్టి సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# మినీ బస్టాప్‌ను ఏర్పాటు చేసిన అధికారులు

● పిసిడబ్ల్యూ పత్రికా కథనానికి స్పందించిన అధికారులు




**హసన్‌పర్తి, జులై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం, "రిక్వెస్ట్ బస్ స్టాప్" మరియు "బస్సు షెల్టర్" ఏర్పాటు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా ఆర్టీసి, ఆర్ఎంఓ కి కలసి ఇచ్చిన వినతి పత్రానికి స్పందించి, ఆర్టిసి డిఎం మరియు ఆర్టీసీ సిబ్బంది ఆధ్వర్యంలో స్కూల్ సమీపంలోని మెయిన్ రోడ్డు వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ బోర్డును ఏర్పాటు చేయించారు. అదేవిధంగా డి ఎం పరిస్థితులను పరిశీలించి "బస్సు షెల్టర్ "యొక్క ఆవశ్యకతను గుర్తించారు. ఇక్కడ "బస్సు షెల్టర్" నిర్మాణం అయ్యేంతవరకు ధర్మసమాజ్ పార్టీ కృషి చేస్తుందని హనుమకొండ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంద రమేష్, ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకూరి రాజు, రఘువీర్ మరియు డిఎస్యు జిల్లా కార్యదర్శి ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.


PCW తెలుగు దినపత్రిక

మినీ బస్ షల్టర్‌ను ఏర్పాటు చేయాలి

హసన్‌పర్తి, జూలై 03(పిసిడబ్ల్యూ న్యూస్): ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి బస్సుల ద్వారా మోడల్ స్కూలుకు వచ్చే విద్యార్థులు, స్కూల్ సమీపంలోని మెయిన్ రోడ్ వద్ద ఎల్కతుర్తి నుండి ముల్కనూర్ మార్గమధ్యలో ఆగవలసిన సందర్భంలోవర్షం కురిసిన, లేదా ఎండ తీవ్రత ఉన్న బస్సు వచ్చేంత వరకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం రోడ్డు ప్రక్కన ఉన్న చెట్ల క్రిందకు వెళ్లవలసి వస్తుంది, భారీగా కురిసే వర్షానికి చెట్ల కొమ్మలు విరిగి భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆ వర్షానికి విద్యార్థుల బ్యాగులు, పుస్తకాలు సైతం తడుస్తున్నాయి. ఈ సమస్యను అర్థం చేసుకొని, విద్యార్థుల సౌకర్యార్థం, వారి రక్షణ కొరకు మెయిన్ రోడ్డు ప్రక్కన మినీ బస్సు షెల్టర్ మరియు రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ఏర్పాటు చేయగలరని సంబంధిత అధికారులను కలసి ధర్మసమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంద రమేష్, ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకూరి రాజు మరియు సుమన్, డి ఎస్ యు రీజనల్ ఇన్చార్జి పూరెళ్ల విష్ణు, మరియు ఆదిత్యా రామ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

epaper.pcwnews.in - Date: 04 Jul 2024 - Page 6
PCW News Broadcasting Pvt Ltd

# గంజాయి నుండి యువతను కాపాడుకుందాం..

**హనుమకొండ ప్రతినిధి, జూలై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు పిలుపునిచ్చారు. గురువారంవరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులతో కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ట్రై సిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు, వినియోగం జరిగే ప్రాంతాల వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు ఇప్పటి వరంగల్ గంజాయికి సంబంధించి నమోదయిన కేసులు, పట్టుబడిన స్మగ్లర్లు, గంజాయి వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ల వారిగా అడిగి తెలుసుకోవడంతో పాటు గంజాయి కట్టడికై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. గంజాయి అక్రమ రవాణా వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతో మంది యువత భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని. యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయి రవాణాకు పాల్పడుతున్నారని. ఇలాంటి యువత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని. అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయితో ఇతర మత్తు పదార్థాలను గతంలో విక్రయాలు, రవాణా కు పాల్పడిన నేరస్తులతో పాటు, మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తుల సమాచారాన్ని సేకరించడంతో వారిపై నిరంతరం నిఘా కొనసాగించాలని. గంజాయి నియంత్రణ కై నార్కోటిక్ విభాగం అధికారుల సహకారం తీసుకోవాలని. మనందరం సమన్వంతో పనిచేస్తూ భవిష్యత్తులో వరంగల్ కమిషనరేట్ ను గంజాయి రహిత కమిషనరేట్ గా మారుద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, మధుసూదన్, సైదులు, దేవేందర్ రెడ్డి, తిరుపతి, భీమ్ శర్మ,, తిరుమల్ దేవిడ్ రాజుతో పాటు ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ లు, నార్కోటిక్, సిసిఆర్బి, అధికారులు పాల్గొన్నారు.




# డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలి

● మూడు నెలలసమయం ఇవ్వాలని డిమాండ్ లేకుంటే బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక



**హన్మకొండ జిల్లా, జులై11(పిసి డబ్ల్యూ న్యూస్) (హుస్నాబాద్ భార్గవాపురం / బీమదేవరపల్లి):** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18న, నిర్వహించనున్న డీ ఎస్సీ పరీక్షను మూడు నెలల పాటు వాయిదా వేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు డిమాండ్ చేశారు. డీ ఎస్సీ అభ్యర్థి రాజు మాట్లాడుతూ... టెట్ పరీక్షను నిర్వహించి నెల రోజులు కాక ముందే డీ ఎస్సీ పరీక్షను నిర్వహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సిలబస్ ఎక్కువగా ఉండటం వల్ల డీ ఎస్సీ పరీక్షకు సిద్ధం కావాడానికి కనీసం తొంబై రోజుల సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2లక్షల మంది డీ ఎస్సీ అభ్యర్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం డీ ఎస్సీ పరీక్షను వాయిదా వేయాలని కోరారు. ఇటీవల వరుసగా గ్రూప్ వన్ ప్రిలిమ్స్ డీ ఏ ఓ, హాస్టల్ వేల్పర్ ఆఫీసర్ తదితర పరీక్షలకు హాజరై తీవ్ర మాన సిక ఒత్తిడికి గురికాల్సి వస్తుందని రాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం డీ ఎస్సీ పరీక్షను వాయిదా వేయాలని, లేదని మొండి వైఖరితో వ్యవహరిస్తే జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి, జూలై 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఐతా ప్రకాష్ రెడ్డి కి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హైదరాబాద్ ఆదర్శ నగర్ లోని వారి కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకి స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై పోలీసుల తీరు ఆక్షేపణయం




**హనుమకొండ ప్రతినిధి, జూలై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉస్మానియా యూనివర్శిటీలో జర్నలిస్టులపై పోలీసులు చేసిన దాడిని ఖండిస్తూ టీయూడబ్ల్యూజే ( హెచ్-143) హన్మకొండ జిల్లా శాఖ పక్షాన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వేయాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే.... దానిని కవర్ చెయ్యడానికి వెళ్లిన జీ న్యూస్ జర్నలిస్టు చరణ్ ను పోలీసులు అరెస్టు చేయడం హేయనీయమని, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరిస్తూ వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించుకొని పోలీసు స్టేషన్ లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమే. తెలంగాణలో మరోసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో లాగా పోలీస్ రాజ్యం వచ్చిందా అనే విధంగా పోలీసుల వ్యవహార శైలి ఉంది. బాధ్యులైన పోలీసులపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని, భవిష్యత్తులో జర్నలిస్టులపై పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడితే తప్పనిసరిగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మస్కపురి సుధాకర్, నాయకపు సుభాష్, వరంగల్ జిల్లా కన్వీనర్ కక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్, యూనియన్ నాయకుడు తుమ్మ శ్రీధర్ రెడ్డి, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు అంతడుపుల శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బుడిగే శ్రీనివాస్, సంపేట సుధాకర్, కార్యవర్గ సభ్యులు దిలీప్, వీడియో జర్నలిస్టు నాయకుడు తోట తిరుమల్, యూనియన్ నాయకులు పబ్బు సతీష్, ఉప్పుల తిరుపతి, తాళ్లపల్లి వేణు, శ్రీకాంత్, ప్రశాంత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణ పద్దతులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

● పెద్దపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి, జూలై 11:(పిసిడబ్ల్యూ న్యూస్):** జనాభా నియంత్రణ పద్ధతులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అయ్యప్ప టెంపుల్ మీదుగా తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సంబంధిత వైద్యాధికారులకు సూచించారు. అంతర అనే ఇంజెక్షన్ మహిళలు తీసుకుంటే 3 నెలల వరకు పిల్లలు పుట్టే అవకాశం ఉండదని, దీనివల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ఈ ఇంజక్షన్లు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు వీటిని వినియోగించుకోవాలని డీఎంహెచ్ఓ తెలిపారు. పిల్లలు పుట్టకుండా మగవారికి ఎన్.ఎస్.వి. ఆపరేషన్లను ఎన్టిపిసి ధన్వంత్రి ఆసుపత్రి ద్వారా మన జిల్లాలో నిర్వహిస్తున్నామని, ఆడవాళ్లకు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో పిల్లలు పుట్టకుండా ట్యూబెక్టమి ఆపరేషన్ నిర్వహిస్తున్నామని అన్నారు. తాత్కాలికంగా పిల్లలు పుట్టకుండా నిరోద్ , ఐ పిల్ వాడకం పద్ధతులు ఉన్నాయని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిపిహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న, ప్రోగ్రాం అధికారి వి.వాణిశ్రీ, వైద్యాధికారులు డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, ఎం.ఎల్.హెచ్.పి లు డాక్టర్ అభినయ్, డాక్టర్ కీర్తన, స్టాటిస్టికల్ అధికారి సాలమ్మ, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఓ టి.రాజేశం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డా. కడియం కావ్య

**హనుమకొండ ప్రతినిధి, జూలై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఐతా ప్రకాష్ రెడ్డి కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హైదరాబాద్ ఆదర్శ నగర్ లోని వారి కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ డా. కడియం కావ్య కి స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మరియు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి ఆహ్వాన కరపత్రికను ఆవిష్కరించిన మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



**హనుమకొండ ప్రతినిధి, జూలై 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆలేరులోని శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గురు పౌర్ణమి కార్యక్రమ ఆహ్వాన కరపత్రాన్ని మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గురువారం ఉదయం ఆవిష్కరించారు. ఆ షిరిడి సాయిబాబా కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. గురుపౌర్ణమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భక్తులను కోరారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటున అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీని వారు అభినందించారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కుడా చైర్మన్ ఇనుగాల



**హనుమకొండ ప్రతినిధి, జూలై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కుడా చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియచేసిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రహదారి అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి. అనంతరం మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి ని, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల్ల చిన్నా రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు.

# తెలంగాణ డిజిపి జితేందర్‌ను కలిసిన రాహత్ పర్వీన్, మహమ్మద్ జమీరుద్దీన్

**హనుమకొండ ప్రతినిధి, జూలై 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ నూతన డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అదికారి జితేందర్ ని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డిజిపి జితేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రాహత్ పర్వీన్ 11వ డివిజన్ కాంటెస్ట్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి, మొహమ్మద్ ఖాజా పాషా గ్రేటర్ వరంగల్ సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, వరంగల్ జిల్లా మైనారిటీ వైస్ ప్రెసిడెంట్, 11వ డివిజన్‌మహమ్మద్ జమీరుద్దీన్ ఉన్నారు.



# సీతం రాజు సుధాకర్‌ని కలసిన వివేకానంద సంస్థ సభ్యులు



**విశాఖపట్నం ప్రతినిధి, జులై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** దక్షిణ నియోజకవర్గ టీ .డి .పి . ఇంచార్జ్ సీతం రాజు. సుధాకర్ ని వివేకానంద సంస్థ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. సుధాకర్ మాట్లాడుతూ వివేకానంద సంస్థ వారు గోషా ఆస్పత్రిలో దూర ప్రాంతాల నుండి వచ్చిన పేషంట్ల సహాయకులకు ప్రతిరోజు భోజనాలను అందించడం చాలా అభినందనీయమని, అలాగే వివేకానంద సంస్థ నందు నిత్యం అన్నదానాలు నిర్వహిస్తూ, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివేకానంద సంస్థ వారిని అభినందించారు, అలాగే వివేకానంద సంస్థకు తమ సహాయం ఎప్పుడూ ఉంటుందని ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు పి . ఈశ్వరరావు,యూ . ఎల్లాజీ మరియు కనక మహా లక్ష్మి పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి



**విశాఖపట్నం ప్రతినిధి, జులై 11(పి సి డబ్ల్యూ న్యూస్):** వన్ టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకానంద సంస్థలో ప్రతి నెల రెండవ గురువారం ఉచితంగా బి .పి , షుగర్ వైద్య సేవలు నిర్వహిస్తున్నారు. ఈరోజు వైద్య శిబిరంలో డాక్టర్. సూర్య తేజ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, అందరూ ఆరోగ్య పట్ల జాగ్రత్తగా ఉండాలని, క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని, తగిన వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, పుండరీ కాక్షయ్య , కమల ప్రియ , మౌనిక, సాయి, రవి పాల్గొన్నారు.

# కొత్తపాలెంలో లైట్ హౌస్ నూతన రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ



**విశాఖపట్నం ప్రతినిధి, జులై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** 89 వార్డ్ పరిధిలో కొత్తపాలెం వద్ద నూతన రెస్టారెంట్ లైట్ హౌస్ ను జనసేన విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ మంచి వాతావరణం లో ఏర్పాటు చేశారని అన్నారు విభిన్న రుచులు కోరుకొనే వారికి అందుబాటులోకి మంచి రెస్టారెంట్ అని నిర్వాహకులు తెలిపారు.. కార్యక్రమంలో నిర్వాహకులు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చామనపల్లిలో కేంద్రమంత్రి బండి సంజయ్జన్మదిన వేడుకలు

**కరీంనగర్ రూరల్, జులై11(పిసి డబ్ల్యూ న్యూస్):** బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా చామనపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది మరియు త్రిమూర్తి నగర్ వద్ద చెట్లు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. బిజెపి నాయకులు సంకరి సతీష్, దాడి సుధాకర్, దూడెం శ్రీనివాస్, గుర్రం కమలాకర్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ పటేల్ ,దాసరి మహేష్, గొంతుకు మాధవ్, మైపాల్ రెడ్డి, బత్తిని వికాస్, దూడెం రమేష్, మల్లెత్తుల దేవేందర్, సునీల్ యాదవ్, సంతోష్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, రమేష్, అరవింద్, తదితరులు బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని ముఖ్యమంత్రికి లేఖలు

● పెండింగ్‌లో ఉన్న 7100 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలిం ● విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి ● ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్



**కరీంనగర్, జులై11(పిసిడబ్ల్యూ న్యూస్):** పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఏడువేల ఒక వంద కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ఆలిండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్య కిరణ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి లేఖలు రాశారు ఈ సందర్భంగా సూర్యకిరణ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ రాక లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రైవేట్ జూనియర్ కాలేజీలు సైతం మూసివేసే పరిస్థితి ఉందని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ఫీజురియంబర్స్మెంట్ పెండింగ్ మొత్తం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను సకాలంలో చెల్లించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైతం మధ్యాహ్న భోజనం అమలు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ నాయకులు కుక్కముడి రాజేష్ నీరటి గౌతమ్ శివకుమార్ రమేష్ అనిల్ సందీప్ నవీన్ అంజి ప్రశాంత్ వినయ్ రోహిత్ సాయికుమార్ అవినాష్ అజయ్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్, అంగన్వాడి పాఠశాలలో 400 ప్లేట్లు ఉచితంగా ఇచ్చిన తూడి లచ్చన్న



**గంగాధర, జులై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం బూర్గుపల్లి గ్రామం టి ఎల్ యువసేన ఆధ్వర్యంలో సామజిక వేత్త తూడి లచ్చన్న జిల్లా పరిషత్, మండల పరిషత్ మరియు అంగన్వాడీ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి 400 ప్లేట్స్ పంపిణి చేయడం జరిగింది కార్యక్రమం లో తుడి లచ్చన్న ,ఎంఈఓ వేణు కుమార్ ఎంపిఓ జనార్దన్, నాయకులు సాగి అజయ్ రావు పాఠశాల యాజమాన్యం, పిల్లలు పాల్గొన్నారు లచ్చన్న గారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ గంగాధర, బిజెపి సంయుక్తంగా రక్తదాన శిబిరం





**గంగాధర, జులై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ఈరోజు గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో లయన్ దూలం కళ్యాణ్ గారి అధ్యక్షతన గౌరవ కరీంనగర్ ఎంపీ మరియు సెంట్రల్ మినిస్టర్ శ్రీ బండి సంజయ్ కుమార్ గారి పుట్టినరోజు సందర్భంగా డోనార్స్ నుండి 100 యూనిట్ల రక్తం సేకరించడం జరిగినది మరియు 501 మొక్కలు నాటడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మరియు బీజేపీ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు రక్తదానం చేశారు . ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు గంగడి కృష్ణారెడ్డి హాజరయ్యారు.ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ గంగాధర అధ్యక్షులు లయన్ శ్రీరాం శ్రవణ్ , ప్రధాన కార్యదర్శి లయన్ పోలు సమ్మయ్య ,%ూఓఎ% లయన్ పర్రం లక్ష్మా రెడ్డి , లయన్ రామానుజం %గజ% లయన్ గుర్రం బాపురెడ్డి గారు, లయన్ సిరిమల్ల మేఘరాజు , లయన్ రావుల సతీష్ , లయన్ కంటం అనిల్ కుమార్ మరియు పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర మంత్రి జన్మదిన వేడుకలు




**రామడుగు, జులై 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోబిజెపి మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్థానిక హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని కోరారు.సాధారణ కార్యకర్త నుండి కేంద్ర మంత్రి గా ఎదిగరని భవిష్యత్తు లో ఇంకా మంచి పదవులు అధిరోహించలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్,ఉప్పు శ్రీనివాస్ పటేల్,బండ తిరుపతి రెడ్డి,తిరుమలపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు మోడీ రవీందర్,మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,మండల కార్యదర్శి కడారి స్వామి,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్,మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శులు ఎడవెల్లి లక్ష్మణ్,దయ్యాల రాజు,ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్, కోశాధికారి మారుకొండ అనిల్,ఐటి సెల్ మండల కో కన్వీనర్ మూల వంశీ, బూత్ కమిటీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ కడారి అశోక్,గోపు అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 29 వార్డ్‌లో జరిగిన అభినందన సభలో పాల్గొన్న వంశీకృష్ణ శ్రీనివాస్

● విశాఖ దక్షిణ నియోజకవర్గం 29వ వార్డ్ జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా విజయోత్సవ సభ



**విశాఖపట్నం ప్రతినిధి, జులై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ కి 29వ వార్డ్ జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ 29వ వార్డ్ జిల్లా పరిషత్ ,శ్రీ కృష్ణ చైతన్య మఠం దగ్గర భారీ స్థాయి లో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్య లో జనాలు పాల్గొన్నారు ముందుగా శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ కి పూర్ణకుంభం తో స్వాగతం పలికి మంగళహారతి తో స్వాగతం పలికి నేరుగా సభా వేదిక మీదకు తీసుకెళ్ళారు విశాఖ దక్షిణ నియోజకవర్గం టీడీపీ,జనసేన,బీజేపీ పార్టీల నాయకులు సమక్షంలో వంశీ కి యువత మరియు మహిళల అందరూ కూడా కేరింతలతో జై జై నినాదాలతో సభ వేదికను ఉర్రూతలూగించారు.అనంతరం వేదిక మీదకు విచేసినటువంటి నాయకులు అందరికీ కూడా పేరు పేరున నమస్కారం తెలియజేసి సాలువ తో సత్కరించారు ఈ సందర్భంగా జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ మన దక్షిణ నియోజకవర్గానికి నూతన నాయకత్వం రావడం చాలా సంతోషంగా ఉందని, అందరి నాయకులు మాదిరి గొప్పలు చెప్పుకుంటూ సుఖాల చూసిన వ్యక్తి కాదు కష్టనష్టాలు చాయి వచ్చినటువంటి నాయకుడు వంశీ కృష్ణ శ్రీనివాస్ అని అన్నారు., దక్షిణానికె కాదు 29వ వార్డ్ లో అందరికీ మంచి చేస్తారు అని నమ్మకం వుంది అని వంశీ కృష్ణ శ్రీనివాస్ సారధ్యంలో దక్షిణ నియోజకవర్గం రూపురేఖలు మారబోతుంది అని పార్టీకి కష్టపడిన నాయకులకు,కార్యకర్తలకు అందరికీ బాసట గా నిలిచే వంశీ కి మనమంతా ఎల్లప్పుడూ తోడుగా వుండాలి అని హితవు పలికారు అంతేకాకుండా మన నియోజకవర్గం శాసనసభ్యులను శత్కరించు కోవడం మన అందరి బాధ్యత అని అన్నారుఅనంతరం వంశీ కి గజమాల తో సత్కరించి మోమెంటో తో సత్కరించారు మన దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టిన మన్యాల శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మీ ఓటు రూపం లో అఖండమైన మెజారిటీ తో నన్ను గెలిపించిన దక్షిణ నియోజకవర్గం ప్రాంత ప్రజలు అందరికీ కూడా పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు, ఎవరికి ఏ కష్టం వచ్చిన నేను వున్నాను అని,దక్షిణ నియోజవర్గంని అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు.

# ఘనంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి జన్మదిన వేడుకలు



**కరీంనగర్, జులై11(పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళా కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు మరియు గోపాల్ రావు పేట్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి కర్ర సత్య ప్రసన్న రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, మహిళా కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపురం లావణ్య, కిసాన్ కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్, ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని స్థానిక రిషి కాన్వెంట్ స్కూల్లో స్కూల్ పిల్లల మధ్య చిన్నారుల కేరింత ల సమక్షంలో కేక్ కటింగ్ చేసి దాదాపు 150 మంది పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు మరియు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపురం లావణ్య మాట్లాడుతూ ముందుగా కర్రసత్యా ప్రసన్న,జన్మదిన వేడుకలు రిషి కాన్వెంట్ స్కూల్లో చిన్నారుల మధ్య ఇంత ఘనంగా నిర్వహించుకోవడానికి సహకరించిన రిషి కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపల్ చిన్నప్ప, మరియు శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా మహిళా కాంగ్రెస్ పక్షాన పార్టీకి ఎన్ని లేని సేవలు చేసిన ఘనత సత్య ప్రసన్న, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా మహిళల పట్ల జరుగుతున్న దాడులను ధిక్కరిస్తూ తోటి మహిళలందరికీ ఎంతో స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. అంతేకాకుండా గోపాలరావుపేట్ గ్రామ సర్పంచిగా నిత్యం గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ గ్రామ అభివృద్ధికై నిరంతరం కృషి చేసి ఎంతోమంది ప్రముఖుల ప్రశంసల ను పొందిన సత్య ప్రసన్నకు నిండు నూరేళ్లు ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో తమ కుటుంబ సభ్యులతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని, రాబోతున్న కాలంలో రాజకీయంగా మంచి స్థానాన్ని దక్కించుకోవాలని కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిషి కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 52వ జన్మదిన వేడుకలు

**చిట్యాల, జులై 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి మరియు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ 52వ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో టపాసులు కాల్చి కేక్ కట్ చేసి ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది,అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ సంఘ స్వయం సేవక్‌శిశుమందిర్ విద్యార్థిగావిద్యార్థి పరిషత్ నాయకుడుగయువమోర్చ కార్యకర్త గా బిజెపి సాధారణ కార్యకర్త గా ఒక కార్పొరేటర్ నుండి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గా.కార్పొరేటర్ నుండి పార్లమెంటు సభ్యుడిగా కేంద్ర మంత్రి గా సంజయన్న ప్రస్థానం కొనసాగుతా ఉంది అన్నారుఅందరికీ హర్షనీయమనిప్రతి ఒక్క కార్యకర్త బండి సంజయ్ కుమార్ అన్న ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు ,ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇంచార్జిలు చెక్క నరసయ్య కామెడీ నారాయణరెడ్డి గుండె సురేష్ పంచిక మహేష్ గజనల రవీందర్ మంద ల రాఘవరెడ్డి చింత నిప్పుల దశరథం శ్రీహరి మైదం శ్రీకాంత్ రాయిని శ్రీనివాస్ గొపగాని స్వామి రంగుల బుర్ర తిరుపతి సారంగపాణి అశోక్ జన్నె రమేష్ మొగిలి వాల్ల లా ప్రవీణ్ తిరుపతి చింతల రాజేందర్ బుర్ర రణధీర్ తదితరులు పాల్గొన్నారు.



# భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

● పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,జూలై 11:(పిసిడబ్ల్యూ న్యూస్):**సింగరేణి, ఎన్టిపిసి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి ఆర్జి1, ఆర్జి 2, ఆర్జి 3, ఎన్టిపిసి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎన్టిపిసి ఎస్.టి.పి.పి. స్టేజ్ 2 యాష్ డైక్ నిర్మాణం కోసం అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామం వద్ద అవసరమైన 606 ఎకరాల భూ సేకరణ కోసం ప్రిలిమినరీ ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తి చేసి , నోటిఫికేషన్ విడుదల చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఎస్.టి.పి.పి. స్టేజ్ 2 పైప్ లైన్ కారిడార్ ఏర్పాటు కోసం రామగుండం మండలం మల్యాలపల్లి గ్రామం, అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలో 45 ఎకరాల భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు ఎన్టిపిసి సంస్థ సేకరించిన 9543 ఎకరాల 10 గుంటల భూముల మ్యూటేషన్ ప్రక్రియ పూర్తి చేసి ధరణి పోర్టల్ లో రికార్డులను అప్ డేట్ చేయాలని అన్నారు. సింగరేణి ఆర్జి 1,ఆర్జి 2, ఆర్జి 3 పరిధిలోని పెండింగ్ భూ సేకరణకు సంబంధించి సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సర్వేయర్లను ఆదేశించారు. ఆర్జి 1 పరిధిలో ముంపు గ్రామమైన సింగిరెడ్డిపల్లి ఆర్ అండ్ ఆర్ ప్రక్రియ పూర్తి అవుతున్న నేపథ్యంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఆర్జీ 3 పరిధిలో ఉన్న బుధవారంపేట, రత్నాపూర్, అక్కెపల్లి, లద్నాపూర్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ స్థితిగతులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని ఆర్డీఓ హనుమా నాయక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, సింగరేణి, ఎన్టీపీసీ, రెవెన్యూ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు

● పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,జూలై 11:(పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్యపై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి వారం కాంప్లెక్స్ పరిధిలో కనీసం 3 పాఠశాలలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు పాఠశాలలో కనీసం హాఫ్ డే ఉండాలని, పాఠ్యాంశాల బోధన వినాలని, పాఠశాలకు మంచి ఉపయోగకరమైన ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు, వ్యక్తిత్వం పెంపొందించే విధంగా నీతి కథలు, మోరల్ స్టడీస్ బోధించాలని, విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. విద్యా సంవత్సరం ముగిసే నాటికి మన పాఠశాలలో ఉన్న విద్యార్థుల్లో కనీసం 90 శాతం మంది విద్యార్థులు విద్యా ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి నెల 3వ తారీఖు కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాల పురోగతిపై చర్చించాలని, ఈ సమావేశాల మినిట్స్ కాపీలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చిర్ర రాజుకు శుభాకాంక్షలు తెలిపిన తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య వేటూరి జ్యోతి



**హనుమకొండ ప్రతినిధి, జూలై 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఇటీవల నూతనంగా తెలంగాణ ప్రభుత్వం నియమించిన కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యుడు డాక్టర్ చిర్ర రాజుకి కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షురాలు ఆచార్య వేటూరి జ్యోతి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. తెలుగు శాఖ నుండి సామాజిక రాజకీయ అంశాల పట్ల అవగాహన కలిగి సేవా దృక్పథం కలిగిన డాక్టర్ చిర్రా రాజును కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడిగా నియమించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. విశ్వవిద్యాలయంలోని విద్యార్థిగా పరిశోధకుడిగా అధ్యాపకుడిగా పలు విషయాల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా పాలకమండలి సభ్యుడు గా విశేష సేవ చేయడానికి అవకాశం ఉందని యువకుడిగా సామాజిక రాజకీయ రంగాల్లో కృషి చేస్తూ విశ్వవిద్యాలయానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కర్రీ సదాశివ్, డాక్టర్ శంకర్,డా. డాక్టర్ కోమల,డాక్టర్ సంఘాల ప్రేమ్ కుమార్, డా.చింతం ప్రవీణ్ పరిశోధక విద్యార్థులు ఎమ్మే విద్యార్థులు పాల్గొని డాక్టర్ చిర్ర రాజు గారిని అభినందించారు.

# మీడియా పోలీస్ శాఖ సమన్వయంతో పని చేయాలి

● జెర్నలిస్టులకు పూర్తి సహాయసహకారాలు అందిస్తాం

● ప్రజలకు, పోలీసులకు మధ్య వారధి మీడియా: ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్







**మహబూబాబాద్ జిల్లా, జూలై11(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సమావేశం అయ్యారు.ఈ సమావేశం లో ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా లో లా అండ్ ఆర్డర్ సమస్యలు , అసంఘిక కార్యకలాపాలు, గంజాయి, గుట్కా, గుడుంబా, బెల్లం లాంటి అక్రమ రవాణా అరికట్టడం, రోడ్డు ప్రమాదల నివారణకు చర్యలు, మైనర్స్ రాష్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, గంజాయి మత్తులో యువత, భూ దందాలు, ఆందోళనలకు గురిచేసే రౌడీ షీటర్ల పై చర్యలు, లని పలు అంశాలపై చర్చించడం జరిగింది.మీడియా సహాయసహకారాలతో ప్రజలలో అవగాహనా కల్గించి మార్పు తీసుకొని రావచ్చని ఎస్పీ అన్నారు.ప్రజలకు పోలీసులకు మధ్య వారధి గా మీడియా వ్యవస్థ పని చేయాలనీ అన్నారు.అలానే జిల్లా ఎస్పీ మీడియా నుండి కొన్ని సలహాలు, సూచనలు స్వీకరించారు.త్వరలోనే మీడియా మరియు పోలీస్ మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించాలని ఎస్పీ కోరారు. మీడియా తో స్నేహపూర్వ వాతావరణంలో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు.

# పద్మశాలి సంఘం గ్రేటర్ యువజన అధ్యక్షుడిగా చిన్ని రాకేశ్ నేత ఎన్నిక

● పద్మశాలి యువజన సంక్షేమానికి పాటుపడతా.. రాకేష్ ● కందగట్ల స్వామి, కమర్తపు మురళి చేతుల మీదుగా గ్రేటర్ యువజన అధ్యక్షునిగా నియామక ఉత్తర్వులు









**హనుమకొండ ప్రతినిధి, జూలై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులుగా చిన్ని రాకేష్ నేత ఎన్నికయ్యారు.. గురువారం హైదరాబాద్ నారాయణగూడ రాజ్ మొహల్లా లో తెలంగాణ ప్రాంత పద్మశాలి రాష్ట్ర ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, కమర్తపు మురళి, మాచర్ల రామచంద్రావు, ఏబీపీఎస్ (ఏబీపీఎస్), జాతీయ రాజకీయ అధ్యక్షులు బోల్ల శివ శంకర్, జాతీయ యువజన విభాగం అధ్యక్షులు అవ్వారి భాస్కర్, చేతుల మీదుగా గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగం అధ్యక్షుడిగా చిన్ని రాకేష్ నేత ఎన్నికైనట్లు నియామక పత్రాన్ని అందజేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్వన్ నియోజకవర్గానికి చెందిన చిన్ని రాకేష్ కుటుంబం రాజకీయ పలుకుబడి కుటుంబంగా పేరు ప్రఖ్యాతలు కలిగిన కుటుంబం నుండి వచ్చిన యువనేతగా గుర్తింపు పొందారు తండ్రి నుండి పునికిపుచ్చుకొన్న నేపద్యమేమో రాకేష్ స్కూల్ ప్రారంభం నుండి స్టూడెంట్ యూనియన్ నేతగా విద్యార్థుల సమస్యల కోసం పోరాడి యువజన నేతగా మంచి గుర్తింపు పొందారు రాజకీయ యువజన విభాగం లో పార్టీల అభివృద్ధికి పాటుపడి యువ నేతగా నియోజకవర్గ ప్రజల గుర్తింపు పొంది కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానులు పొందారు పద్మశాలి సంఘం యువజన నేతగా పద్మశాలి సంక్షేమానికి విశిష్ట కృషి చేస్తున్న రాకేష్ కు గుర్తింపుగా పద్మశాలి సమాజం గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగ%శీ% అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. చిన్ని రాకేష్ నేత మాట్లాడుతూ.. పద్మశాలి సమాజానికి చేస్తున్న సేవలను గుర్తింపు గా తనకు గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి యువజన అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు స్వామి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కమర్తపు మురళి మాచర్ల రామచంద్రరావు, అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు బొల్ల శివశంకర్, అఖిలభారత జాతీయ యువజన విభాగం అధ్యక్షులు అవ్వారి భాస్కర్, రాష్ట్ర మీడియా విభాగ అధ్యక్షులు బొమ్మ అమరేందర్, అఖిలభారత పద్మశాలి సంఘం మీడియా విభాగం కన్వీనర్ మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవల్లిక లకు కృతజ్ఞతలు తెలియజేశారు. నన్ను నమ్మి ఇచ్చిన పదవికి వన్నె తెస్తానని పద్మశాలి సంక్షేమానికి పాటుపడతానని పేర్కొన్నారు.చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి గుర్రం శ్రవణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోల్ జ్ఞానేశ్వర్, కొక్కుల దేవేందర్, పెద్ది జగదీష్,లు తదితరులు పాల్గొన్నారు.

# మరణనంతరం శరీరన్ని దానం చేద్దాం దేశ ప్రగతికి బాటలేద్దాం

● కుటుంబ సభ్యుల అనుమతితో పాడుగుల చంద్రమౌళి


CONSENT LETTER FOR BODY DONATION BEFORE DEATH


**మేడ్చల్ –మల్కాజ్గిరి,జులై 11(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయి గూడ మున్సిపాలిటీలో రాజీవ్ గృహ కల్ప కాలనీ లో స్థిర నివాసం ఉంటున్న పాడుగుల చంద్రమౌళి రిపోర్టర్ కుటుంబ సభ్యుల అనుమతి తో మరణనంతరం శరీర దానం చేయాలనీ నిర్ణయించుకొని స్వచ్ఛంద సంస్థకు అనుమతి పత్రం సమర్పించానైనది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఏ వైద్య విద్యార్థి కైనా శరీర నిర్మాణం పట్ల పూర్తిగా అవగాహనా కలిగి ఉండడం ప్రాథమిక అర్హత. శరీర నిర్మాణ శస్త్రం చదివిన వ్యక్తికి కొంత అవగాహనా కలిగే మాట నిజమే అయినా, మృత శరీరలను కోసి వివిధ అవయాల నిర్మాణాన్ని అవగతం చేసుకోవడం, నిపుణులైన వైద్యులు శాస్త్రి చికిత్సలు చేస్తున్నపుడు పరిశీలించడం ద్వారా మాత్రమే వైద్య విద్యార్థులు భవిషత్కవసరం వృత్తి నైపుణ్యం సంతరించుకోగలరు. ఎవరో శరీరాన్ని కోసినప్పుడు చూడడం కన్న స్వయంగా కోసి పరిశీలించిన వైద్య విద్యార్థులు మరింత అవగాహనా పెంచుకోగలరు. ఇందుకోసం మృత దేహాలు సరిపడా ఉండాలి. విద్యార్థులు, కళాశాలలు పెరుగడంతో దాదాపు మృత దేహల కొరత ఎదుర్కొంటున్నాయి. బ్రతికి ఉండగా వెల్లడించిన నా కోర్కెను నా కుటుంబ సభ్యుల వ్రాతపూర్వక ఆమోదం తో స్వచ్ఛంద సంస్థ ద్వారా వైద్య కళాశాలకు దానం చేస్తున్నాను. ప్రజల భాగస్వామ్యం వల్లనే తాను వైద్యున్ని కాగాలిగన్న స్పృహ కలిగిన యే డాక్టరైనా ప్రజారోగ్యాన్ని మానవత్వ కోణం నుంచి గుర్తించక తప్పదు. ఆ రోజు రావాలని ఆశీద్దాం.**తెలుగు రాష్ట్రాల్లో శరీర దానం చేసిన ప్రముఖులు...** కాళోజి వరంగల్,అవసరాల రామకృష్ణ రావు, తుమ్మల వేణు గోపాల్ విశాఖ, గుత్త రాధకృష్ణ ఖమ్మం, యలమంచిలి వెంకటప్ప తెనాలి, మల్లాది సుబ్బమ్మ, గుత్తా సుబ్రహ్మణ్యం, బాబూ గోగినేని, ముంతఫ్ షరీఫ్ ల హైదరాబాద్,గోపరాజు లావణం, గోపరాజు మైత్రి, సి వి రావు,విజయవాడ, అంచ బాపరావు చీరాల,కెమెరా విజయ కుమార్ రాజమహేంద్రవరం, యాళ్ల సూర్యనారాయణ పార్వతి పురం,వంటి వారు ఉన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసన కరీంనగర్ సుడా చైర్మన్...



**కరీంనగర్, జులై11(పిసిడబ్ల్యూ న్యూస్):** కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సుడా చైర్మన్ గా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హైదరాబాద్లో వారి నివాసంలవద్ద కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వానికి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# శాతవాహన యూనివర్శిటీ అక్రమాల పై విచారణ జరపాలని నిరసన



**కరీంనగర్ టౌన్, జూలై 11(పిసిడబ్ల్యూ న్యూస్):** శాతవాహన విశ్వ విద్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై విజిలెన్స్ ఎంక్వైరీ చేయాలని కోట శ్యంకుమార్, బెల్లపు కరుణాకర్ లు చేతిలో పోస్టర్లు పట్టుకొని యునివర్సిటీ గేటు ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు,శాతవాహన యూనివర్సిటి లో పిల్లల భవిష్యత్తుకు అన్యాయం చేస్తున్నారని, యునివర్సిటీ కి వచ్చే ఫండ్స్ దోచుకొని తింటున్నారని, యునివర్సిటీ లో జరిగే అక్రమాలపై విజిలెన్స్ ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేశారు.

# ఆర్థిక సాయం అందించండి ప్రభుత్వానికి...

● మంచానికి పరిమితమైన గీత కార్మికుడు ఆవేదన



**చిట్యాల, జూలై 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రపు గట్టయ్య గత సంవత్సరం క్రితం గీత వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కింద పడటంతో వెన్నుపూస బొక్క ఇరగడంతో అతనికున్న ఒక్క ఎకరం భూమిని అమ్ముకొని సర్జరీ చేయించుకున్నారు అయినా కూడా ఏమాత్రం స్పర్శ రాకపోవడంతో మంచానికే పరిమితం అయిన గీత కార్మికుడు అతనికి ఇద్దరు పిల్లలు కుమారుడు, కుమార్తె డిగ్రీ చదువుతుంది కుమారుడు ఇంటర్ చదువుతున్నారు, వారిని చదివించే స్తోమత లేకపోవడంతో వారు ఇంటి దగ్గరే ఏదో పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు,రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అతనికి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సాయం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

# బదిలీపై వెళ్తున్న గురువులకు ఘనంగా సన్మానం

**చిట్యాల, జులై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం జడలపేట ఉన్నత పాఠశాల లో పనిచేసి బదిలీపై వేరే పాఠశాలకు వెళ్తున్న గురువులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారని జడల పేట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసంతి తెలిపారు. జడలపేట ఉన్నత పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పద్మ, రామకృష్ణ, పాషా, సంజీవ, హరిత వృత్తి రీత్యా వేరే పాఠశాలకు బదిలీ కావడం జరిగింది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసంతి, పాఠశాల శ్రేయోభిలాషి మాజీ సర్పంచ్ రత్నాకర్ రెడ్డి, ఏ ఏ పీ సి చైర్మన్ స్వప్న ,ఎస్ఎంసి మాజీ చైర్మన్ సంగీత, పుర ప్రముఖులు ప్రతాపరెడ్డి, ప్రభాకర్, రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు మధు, లక్ష్మి, పావని, లావణ్య , శరత్ బాబు,రఘుపతి ,రజిత, లింగయ్య మరియు పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థులు గ్రామ పెద్దలు అందరూ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.





## నవాబుపేట మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన ఎంపి కడియం కావ్య

**హనుమకొండ ప్రతినిధి, జూలై 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ అనారోగ్యంతో రెనోవా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నవాబుపేట గ్రామ మాజీ సర్పంచ్ సాయి సుధా ని గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని, అందిస్తున్న చికిత్సను ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఎంపీ వెంట పార్టీ శ్రేణులు, నాయకులు ఉన్నారు.

## యూట్యూబర్ ప్రణీత్ హన్మంతు రిమాండ్

- 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలింపు




**నాంపల్లి కోర్టులు, జూలై 11:** తండ్రి, కూతురు ఆడుకుంటున్న వీడియోపై అసభ్యకర కామెంట్లు పోస్టు చేసిన యూ ట్యూబర్ ప్రణీత్ హన్మంతును సీసీఎస్, హెడ్‌క్వాటర్స్ పోలీసులు 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట గురువారం హాజరుపర్చారు. ఇతరుల పోస్టుకు ప్రణీత్ కామెంట్లను పోస్టు చేశాడని, రిమాండ్‌ను తిరస్కరించాలని కోరుతూ నిందితుడి తరఫు న్యాయవాది కోర్టుకు వాదనలు వినిపించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. రిమాండ్‌కు తరలించాలని కోర్టును కోరారు. పీపీ వాదనలను ఏకీభవించిన కోర్టు నిందితుడికి 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు. నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. నిందితుడిపై 67-బీ ఐటీ యాక్టు, పోక్సో యాక్టుతో పాటు 79, 294 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.డల్లాస్ నాగేశ్వర్‌రావు, బుర్రా యువరాజ్, పాయి ఆదినారాయణ పేర్లు సైతం ఎఫ్ఐఆర్‌లో చేర్చగా వారు పరారీలో ఉన్నట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. త్వరలో వారిని అదుపులోకి తీసుకుంటామని, విచారణ కొనసాగుతున్నదని పేర్కొన్నారు. రిటైర్డు ఐఎఎస్ అధికారి తనయుడైన ప్రణీత్.. యూట్యూబ్ కంటెంట్ క్రియేటర్లలో ప్రముఖుడని, రోస్ట్ వీడియోలు చేస్తూ లక్షమంది అభిమానులను సొంతం చేసుకున్నాడని రిపోర్టులో తెలిపారు. నిందితుడి సోద రుడు అజయ్ హన్మంతు ట్రస్టెలిష్ టిప్స్‌తో పాపులర్ ఛానల్ 'ఏ జూడ్ ' నడిపిస్తున్నట్టు వివరించారు. 'డార్క్ కామెడీ' పేరుతో తండ్రి- కూతురు వీడియోపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా లో వైరల్ కావడంతో సినీ హీరోలు సాయిధరమ్ తేజా, మంచు మనోజ్, విశ్వక్‌సేన్, కార్తికేయ, సుధీర్‌బాబు సైతం స్పందిం చారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మెసేజ్‌ల ద్వారా తెలిపారు.

## ఎస్సై కాలర్ పట్టుకున్న మహిళ

- భార్యాభర్తల అరెస్టు

**మల్కాజిగిరి,జులై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** చెత్త వేస్తున్నారంటూ ఎదురింటి వారిచ్చిన ఫిర్యాదుతో అల్వాల్ పోలీసులు బాధ్యులపై కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం.. ఓల్డ్ అల్వాల్ గణేశ్ ఎన్‌క్లేవ్ నివాసులు వెంకటేశ్వరరావు, శిల్ప దంపతులు. వెంకటేశ్వర రావు ఉస్మానియా యూనివర్సిటీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. వీరి ఇంటి ఎదురుగా పవన్ ఇల్లు ఉంది. పవన్ గోడ వద్ద వీరు చెత్త వేస్తున్నారు. చెత్త వివాదం ప్రతిరోజూ ఈ రెండు కుటుంబాల మధ్య జరుగుతోంది. విసిగిపోయిన వవన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన ఎస్సై సురేశ్ ఇరు కుటుంబాలను బుధవారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ఇద్దరికి కౌన్సెలింగ్ ఇచ్చి మరోసారి గొడవ పడొద్దంటూ సూచించారు. దీంతో వెంకటేశ్వరరావు దంపతులు ఆవేశానికిలోనై ఎస్సై సురేశ్‌పై అసభ్యపదజాలంతో దూషించారు. ఎస్సై వారిని వారిస్తు.. మీపై కేసు నమోదు చేయాల్సి వస్తుందని సూచించాడు. శిల్ప కోపంతో ఎస్సై కాలర్ పట్టుకుంది. భార్యాభర్తలపై పోలీసులు కేసు నమోదు చేసి, ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



## తొర్రూరు పట్టణం రూపురేఖలే మారనున్నాయా...?

- 10 సంవత్సరాలలో నోచుకోని అభివృద్ధి
- వాటర్ ట్యాంక్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**తోరూర్ ప్రతినిధి, జులై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** తోరూర్ పట్టణం అంటే వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిలో ప్రధాన పట్టణంగా రెవెన్యూ డివిజన్ గా ఎంతో పేరుగాంచినది. కానీ గత పది సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని స్థానిక నాయకులు పేర్కొనడం విశేషం. గత కొద్ది నెలల్లో తొర్రూరు పట్టణ రూపు రేఖలే మారని ఉన్నాయని అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో ఎన్నో రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పట్టణ సుందరీకరణకు కృషి చేస్తూనే ఉన్నారు. 62 కోట్లతో తొర్రూరు పట్టణంలోని అన్ని అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టగా అందులో భాగంగానే గురువారం పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా ఆయుష్ అభివృద్ధి పేరుతో రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్రెడ్డి లో ఉన్నారు. 27 కోట్ల 42 లక్షల రూపాయలతో మూడు వాటర్ ట్యాంకుల నిర్మాణాలు 40 కిలోమీటర్ల వరకు వాటర్ పైప్లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇది కాకుండా గత కొద్ది రోజుల క్రితం పాలకేంద్రం నుండి కూరగాయల మార్కెట్ వరకు 11 కోట్లతో రోడ్డు వెడల్పు కార్యక్రమం సైడ్ కాల్వల నిర్మాణం పనులు కొనసాగుతూనే ఉన్నాయి. త్వరగా అన్ని పనులను పూర్తి చేసే విధంగా చూడాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తోరూర్ పట్టణంలో ఇంత పెద్ద అభివృద్ధి 10 సంవత్సరాలలో ఎప్పుడు కూడా నోచుకోలేదని పట్టణ వాసులకు తాగునీరు అందించే విధంగా వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఇవే కాకుండా మరెన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. శ్రీ శంకుస్థాపన కార్యక్రమం రహదా ప్రధాన రహదారి పక్కనే కావడంతో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పట్టణ సీఐ తో పాటు పట్టణ ఎస్సై పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మండల ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయం ఈసీ మెంబర్‌గా చిర్ర రాజు నియామకం

- రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన సంగెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు



**సంగెం, జులై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ విశ్వవిద్యాలయం ఈసీ మెంబర్ గా చిర్ర రాజు నియామకం పట్ల ప్రభుత్వానికి సంగెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు కృతజ్ఞతలు తెలిపారు. అతను మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త, గౌడ అఫిషియల్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, సామాజిక వేత్త డాక్టర్ చిర్ర రాజు గౌడ్ ను కాకతీయ విశ్వవిద్యాలయం ఈసీ మెంబర్ గా నియమించడం పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గౌడస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని,భవిష్యత్ లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ కి విశ్వాసంగా ఉంటామని పెర్కొన్నారు. ఈ సందర్భంగా చిర్ర రాజు నియామకానికి సహకరించిన వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు కి, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన మాట్లాడారు.

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలు





**సంగెం, జులై 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా సంగెం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రబారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు ఆయు ఆరోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని, ఉన్నత పదవులు అందుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి, జిల్లా కార్యదర్శి మొలుగురి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కీసర వీరయ్య,భూక్య వెంకన్న, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి రైమతుల్లా,గొనె ముకుందం, చంద్రమౌళి,జక్కా చేరలు, కాగితాల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.


## నూతన వస్త్ర కల పుష్ప అలంకరణ వేడుకకు హాజరైన బిజెపి నాయకులు

- బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ బిజెపి పార్టీ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్









**సంగెం, జులై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జి అనుముల రాజు కూతురు హారిక నూతన వస్త్ర ఫ పుష్పాలంకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ బిజెపి పార్టీ ఎమ్మెల్యే డాక్టర్.పగడాల కాళీ ప్రాసద్ రావు మండల నాయకులతో కలిసి చిన్నారిని ఆశీర్వదించి కానుక అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి, జిల్లా కార్యదర్శి మొలుగురి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కీసర వీరయ్య,భూక్య వెంకన్న, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శేషాద్రి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి రైమతుల్లా,గొనె ముకుందం, చంద్రమౌళి,జక్కా చేరలు, కాగితాల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు జాబ్స్ రాకుండా కేటీఆర్, హరీశ్‌రావు కుట్ర: మంత్రి పొన్నం

**హైదరాబాద్,జులై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ యువతకు జాబ్స్ రాకుండా చేయాలని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కుట్ర చేస్తున్నారని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం గాంధీ భవన్ లో ఆయన మీడియా మాట్లాడారు. ప్రతి పక్షాల ఉచ్చులో పడొద్దని ఆయన సూచించారు. అభ్యర్థులు చదువుకోవాల్సిన సమయాన్ని వృధా చేసుకోవొద్దని కోరారు. మేథావుల అభిప్రాయం తీసుకొని త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఉంటుందన్నారు.జీహెచ్ఎంసీ ఎన్నికల్లో రాజకీయ ఆట కోసం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, హైదరాబాద్ ని మంత్రి కిషన్ రెడ్డి విమర్శిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రిగా ఉండి ఐదు ఏండ్లలో




హైదరాబాద్ కు ఏం చేశారో, ఎన్ని నిధులు తెచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ లు మిత్ర పక్షంగా ఉండి హైదరాబాద్‌ను ఆగం చేసింది వాస్తవం కాదా? అని అన్నారు. అభివృద్ధిపై తమ మంత్రి వర్గంతో చర్చకు పిలిస్తే రాలేదని తెలిపారు. హైదరాబాద్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని వివరించారు.